క్లుప్తంగా

వైభవంగా గౌరసంద్ర మారెమ్మ గ్రామోత్సవం



గ్రామోత్సవంలో మారెమ్మ ఉత్సవమూర్తి

ఉరవకొండ: బూదగవిలోని గౌరసంద్ర మారెమ్మ ఆలయ 56వ వార్షికోత్సవం, జలధి, బిందె పూజలో భాగంగా గ్రామోత్సవం, మహా కుంభారాధన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని విశేష పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో బూదగవి వీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాము, అర్చకులు దేవరాజ్, గ్రామపెద్దలు అన్నదానం చేశారు.

ఘనంగా గాలిమారెమ్మ ఉత్సవం ప్రారంభం



విశేష పూజలందుకున్న గాలి మారెమ్మదేవత

రాయదుర్గంటౌన్: పట్టణ పరిధిలోని పైతోట ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులో వెలసిన గాలి మారెమ్మ ఉత్సవం ప్రారంభమైంది. మంగళవారం అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయం వద్ద నుంచి పైతోటకు వెళ్లి అక్కడ గంగపూజ చేసి, ఆలయానికి చేరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు సిడిమాను ఉత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

కళ్యాణదుర్గం: పట్టణంలోని సబ్ జైలును జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాజశేఖర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఖైదీలలో బాల నేరస్తులు ఎవరైనా ఉంటే కళ్యాణదుర్గం లీగల్ సర్వీసస్ కమిటీ చైర్మన్‌కు వివరాలు తెలపాలన్నారు. ముందుగా వంటగది, స్టోర్ రూమ్, రికార్డులు పరిశీలించారు. ఖైదీల సదుపాయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు, కోర్టు సిబ్బంది, లాయర్లు పాల్గొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు



మందలపల్లి మారెమ్మ ఆలయంలో పూజలు చేయిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కుందుర్పి: మందలపల్లిలో మంగళవారం నిర్వహించిన గ్రామ దేవత మారెమ్మ జాతరకు వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి తదితరులు హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల ఉపాధ్యక్షుడు భీమప్ప ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్నారు. ఎంపీపీ నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతరాయుడు, గొల్ల సూరి సర్పంచులు రామూర్తి, అతావుల్లా, వన్నూర్ రెడ్డి నాయకులు రాము, నాగలక్ష్మి, మంజు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

బెళుగుప్ప : సమతుల్య పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వైద్యాధికారి కార్తీక్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి తెలిపారు.మంగళవారం మండలంలోని కోనంపల్లి గ్రామంలో స్వస్థ నారీ స్వశక్త్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, సీహెచ్‌ఓ పద్మావతి, పీహెచ్ఎన్ సరోజ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆశా వర్కర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

30లోపు దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం: టపాసుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే ఔత్సాహికులు ఈనెల 30 లోపు తాత్కాలిక లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ వసంతబాబు తెలిపారు. మంగళవారం కళ్యాణదుర్గంలోని ఆర్డీఓ కార్యాలయంలో డీఎస్పీ రవిబాబుతో కలిసి కళ్యాణదుర్గం, రాయదుర్గం తహసీల్దార్లు, ఫైర్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టపాసుల విక్రయ కేంద్రాల ఔత్సాహికులతో సమావేశం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఈనెల 30 లోపు నిబంధనల మేరకు విక్రయ కేంద్రాల నిర్వాహకులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. టెంపరరీ లైసెన్స్‌ను ఆమోదించడంపై అధికారులు చర్చించినట్లు తెలిపారు.

సకల చరాచర సృష్టికారిణీ నమోస్తుతే



జల్లిపల్లిలో గాయత్రీదేవి రూపంలో చౌడేశ్వరి అమ్మవారు



తాళ్లకెరలో గాయత్రీదేవి అలంకరణ



కళ్యాణదుర్గం: గౌరీ దేవి అలంకరణలో చౌడేశ్వరిదేవి అమ్మవారు



వెలిగొండలో గాయత్రీదేవి అలంకరణలో భగళాముఖీ దేవి



రాయదుర్గంలో లలితాదేవి అలంకరణ



కుందుర్పి మండలం నాగేపల్లిలో అలంకరణలో యల్లమ్మ అమ్మవారు



బొమ్మనహాళ్: కుంకుమ అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని అమ్మ వారి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా రెండో రోజు మంగళవారం విశేష పూజలు, అలంకరణ చేశారు. పట్టణంలోని కోటలో వెలసిన నగరేశ్వరీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత భక్తులకు లలితాదేవి అలకరణలో దర్శనమివ్వగా, నేసేపేటలో వెలసిన చౌడేశ్వరీదేవి, బొమ్మక్కపల్లిలో వెలసిన రాజరాజేశ్వరి దేవి భక్తులకు గాయత్రీదేవి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. హటకేశ్వరస్వామి ఆలయంలో, కోటలోని కంసలవీధి వెలసిన కాళికాంబదేవి, లక్ష్మీబజార్‌లో వెలసిన శ్రీముదుగులమ్మ ఆలయాల్లో పూజలు చేశారు.
కణేకల్లు: కణేకల్లులోని కనకదుర్గా, దుర్గాదేవీ ఆలయాల్లో గాయిత్రిదేవీగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.
గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెర వీరభద్రస్వామి ఆలయంలో అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులకు మంగళవారం దర్శనమిచ్చారు. మండలంలోని గలగల,గొల్లపల్లి గ్రామాల్లో వెలసిన దుర్గాదేవికి ఆలయాల్లో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని జలధికి తీసుకెళ్లి పవిత్ర గంగాజలంతో అభిషేకించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బుధవారం సిడిమానోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.
బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడలో వెలసిన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు కుంకుమ అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. ఉద్దేహాళ్‌లోని జమ్మిచెట్లు, సీతారాముల ఆలయంలో దుర్గమ్మ అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

గాయత్రిదేవిగా జగదీశ్వరి అలంకరణ
ఉరవకొండ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు ఉరవకొండలో ప్రసిద్ధిగాంచిన జగదీశ్వరి ఆలయం, ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయాల్లో అమ్మవారు గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, మహామంగళహారతి, కుంకుమార్చన చేశారు. జగదీశ్వరి ఆలయంలో ఆలయ ధర్మకర్త గాజులశ్యామలమ్మ ఆధ్వర్యంలో వేద పండితులు చండీహోమం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ కొత్తశరత్ ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు.

గాయత్రీ దేవి రూపంలో బగళాముఖీ దేవి
ఉరవకొండ రూరల్: పెన్నహోబిలంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారిని గజలక్ష్మి రూపంలో దర్శనం కల్పించారు. వెలిగొండలో భగళాముఖీదేవి గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు.
కూడేరు: మండలంలోని జల్లిపల్లిలో దేవీ శరన్నవరాత్రిలో భాగంగా రెండో రోజు మంగళవారం చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు.
బెళుగుప్ప: మండలంలోని బూదిగుమ్మ పద్మావతి వెంకటరమణస్వామి ఆలయంలో అమ్మవారు స్వర్ణ మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. తగ్గపర్తిలోని తగ్గుపర్తమ్మ అమ్మవారు గాయిత్రీదేవి అలంకరణలోనూ, బెళుగుప్ప గ్రామ దేవతలు మారెమ్మ, దేవమ్మ అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

గౌరీ దేవి అలంకరణలో చౌడేశ్వరి
కళ్యాణదుర్గం: శరన్నవ రాత్రుల్లో భాగంగా చౌడేశ్వరి దేవిని గౌరీదేవిగా మంగళవారం అలంకరించారు. ఉదయం నుంచి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసింది.
కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలో దేవీ శరన్నరాత్రి వేడుకల్లో భాగంగా రెండో రోజు వాసవీమాత అమ్మవారు శ్రీస్కందమాత అలంకారలో భక్తులకు ధర్శనం ఇచ్చింది.
కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లి సవారమ్మ, కదరంపల్లి దుర్గాదేవి, కుందుర్పి కుందుర్పమ్మ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.
వజ్రకరూరు: స్థానిక మారెమ్మ ఆలయంలో శరన్నవ రాత్రులను పురస్కరించుకుని రెండో రోజు మంగళవారం అమ్మవారు బాలా త్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు.



ఉరవకొండ: అలంకరణలో అమ్మవారు



రాయదుర్గంలో గాయత్రిదేవి అలంకరణ



బొమ్మక్కపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరి దేవి



పెన్నహోబిలంలో ఉద్భవ మహాలక్ష్మి దేవి

సంక్షిప్త సమాచారం

విధులపై అలసత్వం వహిస్తే చర్యలు
బెళుగుప్ప: రెవెన్యూ సిబ్బంది విధులపట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ వసంత బాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి న ఆయన.. తహసీల్దార్ అనిల్‌కుమార్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

అగ్రిగోల్డ్ భూమిని కాపాడండి
కూడేరు: బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న అగ్రిగోల్డ్ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అగ్రిగోల్డ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేశవ రెడ్డి తహసీల్దార్ మహబూబ్ బాషాకు మంగళవారం వినతిపత్రం అందించారు. కొందరు అగ్రిగోల్డ్ వెంచర్ ప్రహరీ, వాచ్‌మెన్ గదిని ధ్వంసం చేసి, ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించారన్నారు. అగ్రిగోల్డ్ జిల్లా అధ్యక్షుడు నారాయణప్ప, సభ్యులు శ్రీరాములు, సీపీఐ మండల కార్యదర్శి నాగేంద్ర, సహాయ కార్యదర్శి మలరాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు
వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలో అధికారులు పంటకోత ప్రయోగాలు చేశారు. మంగళవారం స్థానిక రమావత్ సావిత్రమ్మ(సర్వేనెంబర్65)కు చెందిన పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటలో పంటకోత ప్రయోగాలు చేశారు. ఉప గణాంక అధికారి సాంబశివుడు, సహాయ గణాంక అధికారి పర్వతప్ప, రైతుసేవా కేంద్రంసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెన్నహోబిలంలో వేలం పాట
ఉరవకొండ రూరల్: పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తలనీలాల సేకరణ, కలగలపు బియ్యం బేడలు, వంట పాత్రలు బాడుగకు ఇచ్చే హక్కు కోసం మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. తల నీలాల సేరకణ, వంటపాత్రలు బాడుగకు ఇచ్చే హక్కులు పొందేందుకు పాట దారులు ముందుకు రాకపోవడంతో వీటిని వాయిదా వేశారు. కలగలపు బియ్యం బేడల సేకరణ హక్కులకు సంబంధించి కోనాపురానికి చెందిన రాము కిలో రూ. 20కు వేలం పాడి హక్కులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవో తిరుమల్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
కళ్యాణదుర్గం రూరల్: యువత బాగా చదివి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవిష్కాంధ్ర కార్యక్రమాన్ని అర్థ శాస్త్ర, వాణిజ్య శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు శ్రీధర్, రాధాకృష్ణ, గణేష్, లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ద్విచక్ర వాహనాల వేలం
కళ్యాణదుర్గం (కంబదూరు): కంబదూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 25న వేలం వేయనున్నట్లు సీఐ సునీల్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం జరుగుతుంద న్నారు.

కంప చెట్ల తొలగింపు
కూడేరు: మండలంలోని కమ్మూరు నుంచి అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారికిరువైపులా కంప చెట్లు సర్పంచ్ రంగారెడ్డి చొరవతీసుకొని జేసీబీతో మంగళవారం తొలగించారు. చెట్లు పెరిగిపోవడంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు.

పీ–4పై ప్రత్యేక దృష్టి సారించాలి
రాయదుర్గంటౌన్: పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ–4 విధానం అమలుపై సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సచివాలయ ఉద్యోగులతో పీ–4 కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంతో డబ్బు ఆదా
కూడేరు: ప్రతి ఇంటా పెరిటి తోట పెంపకం చేపడితే తాజా ఆకుకూరలు, కూరగాయాలు పొందడంతో పాటు డబ్బు ఆదావుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సురేఖ తెలిపారు. మంగళవారం ఐసీడీఎస్ పోషణ మహోత్సవాల్లో భాగంగా మండలంలోని అంతరగంగలో అంగన్‌వాడీ కేంద్రంలో 'లోకల్ తయారీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం' అనే అంశంపై మహిళలకు అవగాహన ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రాణీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం
రాయదుర్గంటౌన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ సర్వేయర్ కోర్సుల్లో నాలుగు నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీలోపు కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు సెల్: 7801031771లో సంప్రదించాలన్నారు.

ఏడీసీసీబీ మేనేజర్‌గా మంజుల
వజ్రకరూరు: స్థానిక ఏడీసీసీబీ మేనేజర్‌గా ఎం. మంజుల నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ హనుమంతరాయుడు రాయదుర్గం మండలానికి బదిలీ అయ్యారు. ఆత్మకూరు మండలంలో పని చేస్తున్న ఏడీసీసీబీ మేనేజర్ మంజుల వజ్రకరూరుకు వచ్చారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
వజ్రకరూరు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సర్పంచు మోనాలిసా సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ ఏరియాలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. కార్యదర్శి మీనాకుమారి, ఏఎన్ఎం లక్ష్మీ, రజనీ,సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలు, మహిళలకు 'కూటమి' వెన్నుపోటు



కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ నేతలు

రాయదుర్గంటౌన్: సంక్షేమ పథకాలు, హామీల అమలులో అన్ని వర్గాల ప్రజలకు చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివ పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో వార్డు ఇన్‌చార్జ్‌లు భీమనపల్లి దివాకర్, పద్మావతి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.
అడబిడ్డలకు అడుగడుగునా అన్యాయం : ఆడబిడ్డల కోసం ఉచిత పథకాలంటూ గొప్పలు చెప్పుకున్న కూటమి నేతలు.. వారిని అడుగడుగునా అన్యాయానికి గురిచేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిరన్నర గడిచిపోతున్నా ఆడబిడ్డ నిధి కింద రూ.1,500 ఇవ్వకుండా ఎగ్గొట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్లు అమలుచేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లేదా భృతి హామీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, పొరాళ్ల గోవిందరాజులు, శివపుత్ర, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, వార్డు ఇన్‌చార్జ్‌లు అరవా శివప్ప, గౌని శ్రీరామిరెడ్డి, రామాంజనేయులు, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, పైతోట రఘు, సిద్దప్ప, పట్టణ యూత్ అధ్యక్షుడు అరవింద్‌బాబు, ప్రచార కార్యదర్శి తిప్పేస్వామి, జలంధర్‌రెడ్డి, బంగి రమేష్, బడిగి బషీర్, చంద్రశేఖర్‌రెడ్డి, పైతోట రాజు, సైఫుల్లా, రాజు, బాబు, గిరిధర్ పాల్గొన్నారు.

నిరాశ్రయుడిపై అను'గృహం'



వర్షానికి పైకప్పు కూలడంతో రేకుల షెడ్డు వేయిస్తున్న సామాజిక కార్యకర్త కేశవాతో బాధితుడు తిప్పయ్య

ఉరవకొండ: రెక్కల కష్టంతో బతుకీడ్చే పేద దంపతులు వారు..రోజుకూలికెళ్తేగానీ పూటగడవని పరిస్థితి వారిది. రోజంతా కష్టించి.. సాయంత్రం తలదాచుకుందామన్న ఇల్లు కూడా వర్షం ప్రభావంతో కూలి పోయింది. దిక్కుతోచని స్థితిలో బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న సమయంలో సామాజిక సేవా కార్యకర్త చింతగింజల కేశవా చలించిపోయారు. ఉరవకొండ మేజర్‌పంచాయతీ కార్యా లయం వెనుక కుమ్మరి వీధిలో నివాసం ఉంటున్న కుమ్మరి తిప్పయ్య, లక్ష్మీదేవి దంపతులను పరామర్శించి, సొంతఖర్చులు వెచ్చించి అను'గృహం' కల్పించారు. కూలిన మిద్దెకు ప్రత్యామ్నాయంగా రేకులషెడ్డు ఏర్పాటు చేసి, వసతులు కల్పించారు. రెండువారాలుగా వర్షంలో ఇబ్బంది పడుతున్నా ఎవరూ పట్టించకోలేదని, అధికారులు పలకరించలేదని.. గూడులేక అవస్థలు పడుతున్న తమను కేశవ ఆశ్రయం కల్పించారని తిప్పయ్య, లక్ష్మీదేవి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.

పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి

కళ్యాణదుర్గం (కంబదూరు): పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లీలావతిబాయి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, పురోగతి, మెరుగుదల అంశాలపై మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరం
బొమ్మనహాళ్: గ్రామాభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరమని ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ దాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది ఒక్క శాఖతో సాధ్యం కాదని, ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తేనే నిజమైన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జేఈఈ జగదీష్, సర్పంచులు పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలు అవసరం
గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల అభివృద్ధిపై ప్రణాళికలు పక్కాగా నిర్వహించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పురోగతి సూచికలపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతులకు విత్తన పప్పుశనగ పంపిణీ చేయాలి

వజ్రకరూరు: రైతులకు విత్తన పప్పుశనగ పంపిణీ చేయాలని ఏపీ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మధుకర్‌ను ఏపీ రైతుసంఘం నాయకులు క లిసి వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీతో విత్తన పప్పుశనగ పంపిణీ చేయాలన్నారు. ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు విరూపాక్షి, సీఐటీయూ నాయకులు సుధాకర్, రైతు సంఘం నాయకులు ప్రకాష్, షెక్షావలి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-నమోదు తప్పనిసరి

ఉరవకొండ రూరల్: ఉద్యాన పంటలైన మామిడి, చీనీ, జామ, సపోట పంటల సాగు వివరాలను తప్పనిసరిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలని ఏవో రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం చిన్న ముష్టూరు గ్రామ పరిధిలోని పొలాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ- పంట నమోదుకు ఈ నెల 30 వరకు గడువు ఉందని, దీన్ని రైతులు దృష్టిలో ఉంచుకొని పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆంజనేయస్వామికి పూజలు

కణేకల్లు: మండలంలో ప్రసిద్ధిగాంచిన నల్లంపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు హళ్లి నాగరాజు, వేమనలు మంగళవారం ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరెడ్డి, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, బోయ రవి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వ్యాపార వేత్తలుగా ఎదగాలి

కళ్యాణదుర్గం రూరల్: ప్రతి ఒక్కరూ వ్యాపార వేత్తలుగా ఎదగాలని మున్సిపల్ కమిషనర్ వంశీ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ధర్మవరం రోడ్డులోని గోవిందురాజుల కళ్యాణ మండపంలో వీధి విక్రయదారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, మెప్మా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికం నిర్మూలనలో భాగంగా ప్రతి కుటుంబం ఒక వ్యాపార వేత్తగా ఎదగాలని మెప్మా ఆధ్వర్యంలో (పీఎం సేవ నిధి 2.0) లోక్ కళ్యాణ మేళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీధి విక్రయదారులకు, తోపుడు బండ్ల వ్యాపారులకు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మీప్రసన్న, డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజేష్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నివర్గాలనూ మోసం చేసిన ఘనుడు చంద్రబాబు



పథకాల అమలుపై తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గోపాల్‌రెడ్డి

కణేకల్లు: 50 ఏళ్ల వృద్ధులు... ఉద్యోగం లేని నిరుద్యోగులు, 18 ఏళ్లు నిండిన యువతులు, డ్వాక్రా మహిళలు... ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజులు ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని నల్లంపల్లిలో స్థానిక నాయకులు హనుమంతరెడ్డి, పర్వతరెడ్డి, వెంకటరామిరెడ్డి, గొల్ల చంద్ర, తిప్పేస్వామితో కలిసి నేతలు 'బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' రీ కాల్ కూటమి మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. కూటమి హామీలన్నింటినీ నాయకులు వివరిస్తూ.... ఈ హామీల్లో మీకెన్నీ అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అమలు చేసిన అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ లాంటి పథకాలు సైతం చాలా మందికి రాలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూలచెర్ల సర్పంచు బీఎస్ పద్మావతి, నాయకులు బోయ రవి, నాగరాజు, గొల్ల రమేష్, గొల్ల వెంకటరమణ, హెచ్.అనిల్, హెచ్.రాజశేఖర్, హెచ్.తిప్పేరుద్ర, గుక్కగోపాల్, వేమన, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో హుండీ కానుకల లెక్కింపు

బెళుగుప్ప: బూదిగుమ్మ హనుమంతరాయస్వామి, వెంకటరమణస్వామి ఆలయాల్లో హుండీల లెక్కింపును ఈఓ బాబు, పర్యవేక్షణ అధికారి నాగేంద్రుడు పర్యవేక్షణలో మంగళవారం లెక్కించారు. హనుమంతరాయస్వామి ఆలయం నుంచి రూ.52,325, వెంకటరమణస్వామి ఆలయం నుంచి రూ.26,398 ఆదాయం వచ్చిందని ఈఓ తెలిపారు.